ప్రజాశక్తి
మంగళవారం 2 సెప్టెంబరు, 2025
5
శ్రీకాకుళం

జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

శ్రీకాకుళం: జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు వరి, ఇతర పంటలు కలిపి 3,73,000 ఎకరాల విస్తీర్ణంలో సాగు అయిందని వివరించారు. మొదటి, రెండో విడతల్లో కలిపి 20,481 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైందని తెలిపారు. రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 11,443 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 12,393 మెట్రిక్ టన్నులు కలిపి, మొత్తం 23,836 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటి వరకు రైతులకు సరఫరా చేసినట్లు వివరించారు. ప్రస్తుతం రైతుసేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద 415.3 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 123 మెట్రిక్ టన్నులు, బఫర్‌లో 561 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 1,099 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అదనంగా 589 మెట్రిక్ టన్నులు వచ్చిందని పేర్కొన్నారు. రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచుతామని, ముందస్తుగా వాటిని నిల్వ చేసుకోవద్దని సూచించారు.

ఎరువులు అందించడంలో విఫలం

- వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్
- ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
- పలుచోట్ల ముందస్తు అరెస్టులు

శ్రీకాకుళం సిటీ : జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

రైతులకు పంట కాలంలో ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. జిల్లాపరిషత్‌లో సోమవారం నిర్వహించిన మీకోసంలో ఆ పార్టీ నాయకులు కంభంపాటి రవిబాబు, మామిడి శ్రీకాంత్, ధర్మాన రామ్ మనోహర్ నాయుడు తదితరులతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో యూరియా కొరత వెంటాడుతుందని, సకాలంలో యూరియా చల్లకపోతే వరి సాగు దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు. రైతు సేవా కేంద్రాల్లో, ప్రైవేట్ షాపుల్లో యూరియా లభ్యం కావడం లేదని చెప్పారు. ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. అధికార యంత్రాంగం రైతులకు యూరియా లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు టిడిపి నాయకులు తమ ఇళ్ల వద్ద యూరియా నిల్వ చేసుకుంటున్నారని విమర్శించారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేకుంటే రైతుల పక్షాన రోడ్డెక్కాల్సి వస్తుందని హెచ్చరించారు.

ర్యాలీ అడ్డుకున్న పోలీసులు

ఎరువుల కొరతపై కలెక్టరేట్ నుంచి జెడ్‌పి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నేపథ్యంలో పలువురు వైసిపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఆయా నియోజకవర్గాల నుంచి వైసిపి నాయకులు జిల్లా కేంద్రానికి రాకుండా హౌస్ అరెస్టు చేశారు. ర్యాలీకి నరసన్నపేట నుంచి బయలుదేరిన కృష్ణదాస్‌ను మడపాం టోల్‌గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఆయన వాగ్వివాదానికి దిగారు. రైతుల సమస్యలపై తలపెట్టిన ర్యాలీని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. చివరకు పోలీసులు ఆయన్ను విడిచిపెట్టారు. ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌ను జె.ఆర్.పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. పోలీసుల నిర్బంధాన్ని నిరసిస్తూ కిరణ్ కుమార్ జాతీయ రహదారిపై బైఠాయించారు. స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకుని నినాదాలు చేశారు. ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీకి బయలుదేరగా ఎస్ఐ సనపల బాలరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఆయన్ను వైసిపి కార్యాలయం వద్ద అడ్డుకున్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన రవికుమార్ రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు.

భావనపాడు ఫిషింగ్ హార్బర్‌కు కృషి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

బోటులో పర్యటిస్తున్న మంత్రి, కలెక్టర్

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మండలంలోని భావనపాడులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సామాజిక పింఛన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. త్వరలో బోట్లు, వలలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గతంలో నిలిపివేసిన ఆయిల్ రాయితీని తిరిగి ప్రారంభించి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చామన్నారు. భావనపాడులో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేస్తామని, జిల్లాలో ఎరువుల కొరత లేదని తెలిపారు. ప్రైవేట్ డీలర్లు అధిక ధరలకు ఎరువులు అమ్మకుండా విజిలెన్స్ దాడులు చేస్తున్నామని చెప్పారు.

భావనపాడు అభివృద్ధికి 2.31 కోట్ల పనులు

గ్రామాభివృద్ధి పనుల కోసం రూ.2.31 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో రూ.1.21 కోట్లతో బీచ్ వరకు పర్యాటక రోడ్లను ప్రారంభించారు. రూ.1.10 కోట్లతో గ్రామ అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రూ.40 లక్షలతో చేపలు ఎండబెట్టుకునే ప్లాట్‌ఫారాలను ప్రారంభించారు. మురుగు కాలువల నిర్మాణం దశలవారీగా చేపడతామని తెలిపారు. రూ.కోటి వ్యయంతో హిరమండలం రిజర్వాయర్ నీటిని సుంకర జగన్నాథపురం నుంచి గ్రామానికి రప్పించి ఇంటింటికి తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలైన వాడపేట, మధ్య పేట, కొత్తపేట ను కలుపుతూ పర్యాటకంగా అభివృద్ధికి రహదాల నిర్మాణాలను చేపట్టనున్నామని మంత్రి తెలిపారు. రేషన్ షాపుల్లో బియ్యం అవసరం లేని వారికి ప్రత్యామ్నాయంగా నిత్యావసర వస్తువులు అందించే విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

అంతకుముందు ఇసుక మేటలు వల్ల చేపల వేట సాగక జీవనోపాధి కోల్పోతున్నామని మత్స్యకారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బోటులో ప్రయాణించి ఆ ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. ఇసుక మేటలు తొలగించేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ ఎన్.కిరణ్ కుమార్, మత్స్యశాఖ ఉపసంచాలకులు సత్యనారాయణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి పి.నారాయణ రావు, ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి తహశీల్దార్ హేమసుందరరావు, మాజీ సర్పంచ్ అల్లుపల్లి కారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు ఎప్పుడు ఇస్తారు?

సచివాలయాల వద్ద రైతుసంఘం ధర్నా

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పలాస

రైతులకు యూరియా, డిఎపి వెంటనే సరఫరా చేయాలని జీడి రైతుసంఘం జిల్లా కార్యదర్శి తెప్పల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని మాకన్నపల్లి సచివాలయం వద్ద రైతుసంఘం ఆధ్వర్యాన రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాకన్నపల్లి సర్పంచ్ పైన దేసయ్య, ఉప సర్పంచ్ రాపాక పురుషోత్తంతో కలిసి ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్నా మాకన్నపల్లి రైతు సేవా కేంద్రానికి కేటాయించిన ఎరువులు ఇంతవరకు రాలేదన్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను అనేకమార్లు సంప్రదించిన రేపు మాపు అని చెప్పడమే తప్ప కార్యరూపం దాల్చడం లేదని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్నా మే మొదటి వారంలోనే రావాల్సిన ఎరువులు ఇంతవరకు రాకపోవడంతో ఎరువులు దొరక్క బ్లాక్ మార్కెట్‌లో రెట్టింపు ధరలకు కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పిన్న పాలకులు సమయానికి రైతులకు అవసరమైన ఎరువులు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. రైతులకు కావాల్సిన ఎరువులు రాకపోతే సచివాలయానికి తాళం వేయడానికి వెనుకాడమని హెచ్చరించారు. అనంతరం సచివాలయ కార్యదర్శి శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పుచ్చా బాబూరావు, ఆర్.ముసలయ్య, టి.రాజు, బి.ప్రసాద్, జి.నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

బొడ్డపాడు రైతుసేవా కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉంచాలని అఖిల భారత కిసాన్ మహాసభ (ఎఐకెఎం) జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు డిమాండ్ చేశారు. సచివాలయ కార్యదర్శి రవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, రైతు సంఘ నాయకులు పోతనపల్లి అప్పారావు, ఎన్.యుగంధర్, బి.హేమారావు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యమే మన లక్ష్యం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లాలో శాంతి, సామరస్యాలు నిలబెట్టడమే మతసామరస్య కమిటీ లక్ష్యమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మత సామరస్య కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు మతాలను అనుసరించే ప్రజల్లో అపార్థాలు, విభేదాలు రాకుండా కమిటీ కృషి చేస్తోందన్నారు. పండగలు శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో నిర్వహించుకోవాలన్నారు.

ప్రార్థనా స్థలాల్లో సిసి కెమెరాలు తప్పనిసరి

జిల్లాలో ఇప్పటివరకు 672 సిసి కెమెరాలు అమర్చారని, మిగిలిన ప్రార్థనా స్థలాల్లో కూడా తప్పనిసరిగా వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి సూచించారు. ఆలయాలు, చర్చి గోడలపై మత విద్వేషపూరిత రాతలు రాసిన వారిని గుర్తించి కోర్టుల ద్వారా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పండగలు శాంతియుతంగా చేసుకోవాలని, మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని పిలుపునిచ్చారు. తర్వాత మత పెద్దలు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్‌డిఒ సాయిప్రత్యూష, డిఎస్‌పిలు వివేకానంద, లక్ష్మణరావు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపై అప్రమత్తం

అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు

ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డితో సోమవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడారు. వర్షపాతం, నదుల్లో నీటి ప్రవాహ పరిస్థితులపై సమాచారం అడిగి తీసుకున్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ప్రభుత్వం జారీ చేసే బులెటిన్లను పాటించాలన్నారు. ముందు రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు. కాలువలు, చెరువులపై క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖకు ప్రత్యేక సూచనలు చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలు కలిసి వర్షాల ప్రభావాన్ని అంచనా వేసి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే నివేదించాలని ఆదేశించారు. ఉత్తర కోస్తాలో వచ్చే వారంలో 10 నుంచి 30 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరికలు, అలాగే వాతావరణ మార్పుల ప్రభావంతో సెప్టెంబరులో ఏర్పడే అల్పపీడనాలు వాయుగుండాలుగా మారి విశాఖ పరిసరాల్లో తీరం దాటే అవకాశం 60 శాతమని నిపుణులు చెబుతున్నారని అన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థ కూడా రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇప్పటికే తెలిపిందని గుర్తు చేశారు.

'మీకోసం'కు 64 వినతులు

ఫిర్యాదు చేయడానికి వచ్చిన వికలాంగుని తల్లి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఎచ్చెర్ల మండలం పెద్దరుప్పపేట గ్రామ రైతాంగానికి న్యాయం చేయాలని ఎపి రైతు సంఘం, జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు వెలమల రమణ, బొంతలకోడూరు సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ధర్మవరం పంచాపంచాయతీ పెద్ద, రుప్పపేట నాయుకులు రుప్ప కృష్ణ, పల్లి ఎర్రయ్య కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ వినతులను స్వీకరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధర్మవరం రెవెన్యూ పెద్ద రుప్పపేటలోని సుమారు 150 ఎకరాలు ఖరీఫ్ వరి పంట నీట మునిగి పాడైపోయిందని అన్నారు. ఎకరాకు రూ.20 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్మవరం పెద్ద చెరువు నుంచి పెద్ద రుప్పపేట మీదుగా నాగావళి నది వరకు ఉన్న కరణం గారి ఊట గెడ్డను ఇరువైపులా రైతులు ఆక్రమణ చేయడం వల్ల సాగునీరు ప్రవహించక పంట పొలాలు నీటమునిగి పోతున్నాయన్నారు. ధర్మవరం గ్రామ సచివాలయం పరిధిలోని ఆర్అండ్‌బి రింగ్‌రోడ్ నుంచి పెద్ద రుప్పపేట మీదుగా చిన్న రుప్పపేట రోడ్డు వరకు ఉన్న ఆరు కిలోమీటర్లు కచ్చా గ్రావెల్ రోడ్డును ఆధునికీకరించి పక్కా రోడ్డు సదుపాయం కల్పించి ప్రజల రాకపోకలకు పక్క రహదారి సదుపాయం కల్పించాలని కోరారు. 2025-26 ఖరీఫ్ వరి పంటకు కావాల్సిన యూరియా దొరక్కపోవడంతో వరిసాగు చేయలేక నష్టాలు పాలవుతున్నామని వాపోయారు.

మురపాక, బుడుమూరు మండలాలు ఏర్పాటు చేయాలి

లావేరు మండలం నుంచి విభజించి మురపాక, బుడుమూరు మండల కేంద్రాలుగా మండలాలు ఏర్పాటు చేయాలని సాధన కమిటీలు వినతిపత్రాన్ని అందజేశారు. ఎచ్చెర్ల మండలంలోని ధర్మవరం నుంచి పాతదిబ్బలపాలెం వరకు ఉన్న ఊట గెడ్డ ఆక్రమణ గురైందని సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు ఆధ్వర్యాన రైతులు వివరించారు. సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని కోరారు. లేదంటే నీటి ప్రవాహం సక్రమంగా జరక్క, పక్క పొలాలు ముంపునకు గురవుతున్నాయని అధికారులకు వివరించారు. ఎచ్చెర్లలో అర్హులైన వితంతువులకు స్పౌజ్ కోటా పింఛన్లు మంజూరు కాలేదని, అర్హులందరకు అందజేయాలని మాజీ సర్పంచ్ మెండ రాజారావు ఫిర్యాదు చేశారు. పొన్నాడ చెప్పరేవు మధ్యలో మద్యం షాప్ ఉందని, సమీపంలో ఇస్కాన్ ఆలయంతో పాటు పాఠశాల ఉందని, షాపును వేరే చోటకు మార్చాలని యువత ఫిర్యాదు చేశాడు. వైన్ షాపులోనే మద్యం తాగడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని బలగ ప్రాంతంలో సర్వే నంబరు-1 వరద గెడ్డ ఆక్రమణ గురైందని, సమగ్ర విచారణ నిర్వహించి ఆక్రమణ తొలగించాలని బోనెల చిరంజీవి ఫిర్యాదు చేశారు. వికలాంగ పింఛను తొలగించవద్దని బట్టి జోగారావు తల్లి కోరింది. వికలాంగులు తమ పింఛన్లు తొలగించవద్దని ఎక్కువగా ఫిర్యాదులు చేశారు. ప్రభుత్వం అందజేసిన స్మార్ట్ రేషన్ కార్డుల్లో తప్పులు ఉన్నాయని ఫిర్యాదులు చేశారు. గ్రీవెన్స్‌కు 64 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో ఉపకలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పారిశుధ్య పనులపై కలెక్టర్ అసహనం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి మేజర్ పంచాయతీ ఎన్‌టిఆర్ కాలనీ ఏడో లైన్ వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారాలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం పరిశీలించారు. పారిశుధ్యం ఇలాగేనా ఉంచేది... పరిశుభ్రత ఏది... ఎటుచూసినా మురుగు కూపం.. చెత్తాచెదారాలు అంటూ పంచాయతీ ఇఒ ఎ.వి.శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువల్లో పూడికలు, రోడ్లపై చెత్తాచెదారం గమనించి కనీసం పరిశుభ్రత పాటించడం లేదా? అన్ని ప్రశ్నించారు. ఎన్నాళ్ల నుంచి చెత్త తొలగించడం లేదని శానిటేషన్ మేస్త్రీ అప్పన్నపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కావడంతో చెత్త తొలగించబడలేదని శానిటేషన్ మేస్త్రీ అప్పన్న కలెక్టర్ బదులిచ్చారు. అలాగే అక్కడున్న పాల ప్యాకెట్లు పరిశీలించి ఆగస్టు 17న ఉండడాన్ని గమనించి మరింత మండిపడ్డారు. వెంటనే శానిటేషన్ మేస్త్రీ అప్పన్నను తొలగించాలని ఆదేశించారు. టెక్కలి మేజర్ పంచాయతీలో ఎటుచూసినా అపారిశుధ్యం కనిపిస్తుందని ధ్వజమెత్తారు. పారిశుధ్యం తొలగించేందుకు స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశామని చెప్పారు. అందుకు 73 పాయింట్లను కూడా గుర్తించామని తెలిపారు. రూ.15 లక్షలు పంచాయతీ పాలకవర్గం ఆమోదించిందని, దానికి అనుమతులు ఇవ్వాల్సి ఉందని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. దీనిపై పంచాయతీ యంత్రాంగం జాప్యం చేస్తున్నారంటూ కలెక్టర్ మరింత విరుచుకుపడ్డారు. ఇదేనా పారిశుధ్య నిర్మూలనకు చర్యలు, ఇలాగేనా పారిశుధ్యం ఉండేది అంటూ పంచాయతీ సిబ్బందిపై విరుచుకుపడ్డారు. ఈయనతో పాటు ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్, ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి ఉన్నారు.

జిల్లాలో భారీ వర్షం

లావేరు ఎంపిడిఒ కార్యాలయం జలమయం

ప్రజాశక్తి - లావేరు, నరసన్నపేట, సోంపేట

జిల్లాలోని లావేరు, నరసన్నపేట, సోంపేట, ఆమదాలవలస మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో మేఘావృతమై ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. లావేరులో కురిసిన కుండపోత వర్షంతో ఎంపిడిఒ కార్యాలయంలోకి చేరింది. కార్యాలయ సమీపం జలమమైంది. దీంతో సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. రహదారులు, పొలాలు, ఇళ్ళు, కాలువలు అనే తేడాలేకుండా ఎక్కడ చూసినా కనుచూపు మేర వరదనీటితో పొంగిపొర్లులాయి. సుభద్రాపురం కూడలిలో జాతీయ రహదారిపై మూడు అడుగుల మేర నీరు చేరడంతో రహదారి కనిపించక వాహనాల రాకపోకలు కొంత సమయం నిలిచిపోయాయి. లావేటిపాళెం, కేశవరాయపురం, జి.జి.వలస, గురుగుబిల్లి, తాళ్లవలస, బొడ్డపాడు, రావివలస తదితర గ్రామాల్లో కుండపోత వర్షం పడింది. నరసన్నపేట స్టేట్‌బ్యాంకు వీధి, నాయుడు వీధి, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో వర్షపునీరు చేరడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

లావేరు ఎంపిడిఒ కార్యాలయంలో చేరిన వర్షపునీరు

ఆస్పత్రుల్లో నిబంధనలు తప్పనిసరి

ల్యాబ్‌ను పరిశీలిస్తున్న వైద్యారోగ్యశాఖ అధికారులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లా పరిధిలోని ఎఆర్‌టి సెంటర్‌లు, అన్ని కార్పొరేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌లు, ల్యాబ్‌లన్నీ నైతిక, చట్టబద్ధమైన నియమ నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత స్పష్టం చేశారు. ఆయా ఆస్పత్రుల్లో అందించే వైద్య సదుపాయాలు, వైద్య పరీక్షలకు సంబంధించిన ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. నగరంలోని పలు ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లను సోమవారం పరిశీలించి రిజిస్ట్రేషన్లు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలలో జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం నుంచి ప్రోగ్రామం అధికారులు 35 ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లను సందర్శించి రిజిస్ట్రేషన్లు, రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రోగుల నుంచి అధిక సొమ్ము వసూలు చేసినా, వేధించినా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. వాటికి సంబంధించిన నివేదికలను డిఎంహెచ్ఒకు సమర్పించనున్నట్లు తెలిపారు. అన్ని సంతాన ఉత్పత్తి కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు ఎటువంటి లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఒకవేళ చేసినట్లు రుజువైతే ఎఆర్‌టి చట్టం ప్రకారం రూ.పది లక్షల జరిమానా, పదేళ్ల జైలు శిక్ష విధించడమే కాకుండా వాటి లైసెన్సులను ఐదేళ్ల రద్దు చేస్తామని హెచ్చరించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సోంపేట
O.S 25/2021

కొండేటి పాపారావు ....వాది
మరియు
వంకల మాధవరావు ....ప్రతివాదిజి
దావా సామాన్స్

To,
వంకల మాధవరావు, S/o వంకల లింగన్న, వయస్సు 40 సం, ప్రైవేటు ఉద్యోగం, గొల్లవూరు గ్రామం, ఉప్పలాం పోస్టు, బారువ ఆర్.ఎస్., సోంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పలుమార్లు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా నోటీసులు పంపించననూ ఉద్దేశపూర్వకంగా పుచ్చుకోకుండా తప్పించుకు తిరుగుచున్నారు గాన మీ హాజరు కొరకు పై కోర్టువారు పై పిటిషను తే **17-09-2025** దీన **వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన మూలంగా నోటీసులు జారీ చేసియున్నారు.** కావున పై తెల్పిన **తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు** మీరు పై కోర్టు నందు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేమపణలు తెలియజేసుకోవలెను. లేని పక్షమున దావా విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(మహారాజశ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

దుప్పల చలపతిరావు
న్యాయవాది, సోంపేట, సెల్: 9440955049.

IN THE HONOURABLE COURT OF 6th ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM MACT AT VISAKHAPATNAM
M.V.O.P.No. 35/2025

Between:
Temba Jayaram S/o. Sanyasi Rao ... Petitioner
And:
1.Metta Dasaradha Maharaju, & others ... Respondents
Notice to the 1st Respondent:
1.Metta Dasaradha Maharaju, S/o Late Pentayya, aged about 43 years, R/A: No;5-1-80, Mettavari Veedhi, Krishnapuram, Amudalavalasa, Srikakulam, Cell No.9573073609, 9492741882. Driver of A.P.S.R.T.C. BUS Bearing No. AP31Z0237

Please take Notice that the above named petitioner is filed the above case against you and others for claiming compensation due to injuries to him in a Road Accident caused by you and the above matter stands posted to dated; 06-10-2025,for your appearance on that day your personally or through Advocate attend before the Honourable Court failing which the Honourable Court was decided under the Court of Law.

(by Order in the name of the Honourable 6th Additional District and sessions Judge cum MACT at Visakhapatnam)
Smt., **KOTLA. PRATYUSHA**
K.LAHARINADH,
Advocates,
Flat No.407, 4th Floor,
Abhiramblubay Towers,
Chinawaltair,
Visakhapatnam-17

CORRECT NAME

Geddi Laxmi, W/o (Late) Geddi Jagannadam, aged 47 years, resident of Door No.1-24b, Jarjangi Villae, Kotabommali Mandal, Srikakulam District my Pan Card CDJPG 6519G, Geddi Laxmi, W/o.(Late) Geddi Jagannadam, My Aadhar Card No.890943475837, My Aadhar Name is G.Lochmi the above name is wrongly entered, my Original Name Geddi Laxmi vide Affidavit Notary Palli Vasudeva Rao, Kotabommali, Srikakulam District, AP and RC No.794/2025, dt.18-08-2025 issued certificate Tahsiler's Office, Kotabommali Geddi Laxmi,W/o.(Late) Geddi Jagannadam.

DOCUMENT MISSING

కవిటి మండలంలోని రాపాక పుట్టుక గ్రామానికి చెందిన **మద్దెల సీతమ్మ,** W/o లేట్ మద్దెల కేసయ్య కి సంబంధించిన ఇంటి పత్రాలు డాక్యుమెంట్ Document No.2797/2023. ఇచ్ఛాపురం పట్టణం లో జిరాక్స్ తియ్యడానికి చూడగా కనిపించలేదు. ఎవ్వరికైనా దొరికితే
ఈ నంబర్‌కి, 7981277155
ఫోన్ చేసి సహకరించగలరు.

CHANGE OF NAME

I BOINA JAGADISH (Old name) S/o.BOINA RAMACHANDRA Hno:-4-2-21, Golla Street Sai Baba Temple Ichapuram (Vi & Mandal) District Srikakulam, State Andra Pradesh. I have changed my name as BOYINA JAGADISH Here ofter My name known as BOYINA JAGADISH S/o.BOYINA RAMACHANDRA.

ఉద్దానం కల్పతరువు కనుమరుగవుతోందా?

నేడు ప్రపంచ కొబ్బరి దినోత్సవం

ప్రజాశక్తి- కవిటి

ఉద్దానం ప్రజల ఆత్మీయ పంట, ఇంటికి పెద్దకొడుకుగా పేరుగాంచిన కొబ్బరి క్రమంగా తన కాంతి కోల్పోతోంది. వజ్రపుకొత్తూరు నుంచి కవిటి వరకు సాగరతీరాన విస్తరించిన తోటలు గతంలో కల్పతరువుల్లా రైతుల జీవితాలను వెలిగించాయి. అయితే రెండు దశాబ్దాలుగా ప్రకృతి విపత్తులు, చీడపీడల బెడద, వాతావరణ మార్పులు ఈ పంటను వెనకడుగు వేయిస్తున్నాయి. ఎకరా తోటలో 600 నుంచి 1000 కాయలు ఇచ్చిన పంట, ఇప్పుడు 300 నుంచి 500 కాయలకు పరిమితమవుతోంది.

కవిటిలో కొబ్బరి తోటలు

కొబ్బరి స్థితి

ఉత్తరాంధ్రలోని జిల్లాలో తీరప్రాంత మండలాలైన కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట, రణస్థలం, గారలో విస్తారంగా కొబ్బరి సాగు సాగుతోంది. జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో ఈ పంట సాగవుతుండగా, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రధాన పంటగా వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తోంది. వేరులోంచి పత్రం వరకు ప్రతి భాగమూ పనికొచ్చే కొబ్బరిని ఉద్దానంలో 'కల్పవృక్షం'గా భావిస్తారు.

వెంటాడుతున్న చీడపీడలు

1999 సూపర్ సైక్లోన్ నుంచి మొదలైన విపత్తులు, 2018 తిత్లీ తుపాను వరకు తీవ్ర దెబ్బ కొట్టాయి. కొమ్ము పురుగు, రెక్క పురుగు, ఆకు తొలుచు పురుగు, ఎర్రనల్లి, నల్లముట్టు పురుగు, గ్యానోడెర్మా, తెల్లదోమ వంటి కీటకాల దాడితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద మొత్తంలో పురుగుమందులు వాడినా, శాస్త్రవేత్తల సూచనలు పాటించినా ఫలితం లేక రైతులు నిర్వేదంలో కూరుకుపోయారు.

పెరిగిన వలసలు, తగ్గిన కమతాలు

రైతులు పంటలో నష్టాలు చవిచూస్తూ అప్పులు తీర్చలేక భూములు అమ్మేస్తున్నారు. కొందరు వలసపోతూ కూలి పనులు చేస్తు న్నారు. పచ్చనితోటలు రియల్టర్ల చేతికి అమ్ముడై ప్లాట్లుగా మారుతుండడంతో పర్యావరణం దెబ్బతింటోంది. వాతావరణ మార్పులు, తరచూ సంభవించే తుపాన్లు, అనావృష్టి మరింత కష్టాల్లోకి నెడుతున్నాయి.

మార్కెట్ ధరలు

స్థానిక మార్కెట్లలో ప్రస్తుతం ఒక కొబ్బరి కాయ ధర రూ.25 నుంచి 50 మధ్య ఉన్నా, రైతు వద్ద మాత్రం రూ.26 నుంచి 28లకే కొనుగోలు చేస్తున్నారు. ఎండిన కొబ్బరి (కోప్రా)కు డిమాండ్ ఉన్నప్పటికీ, జిల్లాలో ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉండడం రైతులకు నష్టమే. కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో పోలిస్తే మార్కెటింగ్ సదుపాయాల లోపం కారణంగా జిల్లా రైతులు వెనుకబడుతున్నారు.

ఆరోగ్యానికి-పర్యావరణానికి...

కొబ్బరి నీరు వేసవిలో సహజ పానీయం. నూనె, పాలు వంటింటి అవసరం. చెట్టు తీరప్రాంత ఇసుక కదలికను అడ్డుకుని పర్యావరణ సమతుల్యతను కాపాడుతుంది. అందుకే కొబ్బరిని 'కల్పతరువు' అంటారు.

రైతు అవశ్యకతలు

ప్రపంచ కొబ్బరి దినోత్సవం సందర్భంగా రైతుల సమస్యలను వెలుగులోకి తేవడం అత్యవసరం. రైతులకు స్థిరమైన కనీస మద్దతు ధర అవసరం. ప్రాసెసింగ్ యూనిట్లు, ఆయిల్ మిల్లులు ఏర్పాటు చేయాలి. కొబ్బరి బోర్డు ఆధ్వర్యాన శిక్షణలు, ఎగుమతి అవకాశాలు కల్పిస్తే రైతుల ఆదాయం పెరుగుతుంది.

మూడు తరాలుగా..

మా కుటుంబం మూడు తరాలుగా కొబ్బరి సాగు చేస్తున్నాం. చెట్టు ఉంటే పాలు, నీరు, నూనె, ఆకులు అన్నీ పనికొస్తాయి. ధరలు స్థిరంగా లేకపోయినా ఇంటి అవసరాలు తీర్చేది ఇదే. ప్రస్తుతం ఈ కల్ప తరువు మాయమవుతుండటం చాలా బాధగా ఉంది.

- తమరాల కృష్ణారావు, రైతు, జగతి

అర్జీదారుల సమస్య వింటున్న ఎస్‌పి మహేశ్వరరెడ్డి

అర్జీల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

చట్ట ప్రకారం అర్జీలు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టి, సత్వరమే ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఎస్‌పి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు 51 వినతిపత్రాలు అందించారు. స్వీకరించిన వినతలను ఎస్‌పి స్వయంగా పరిశీలించి, సానుకూలంగా స్పందించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోనులో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.

వినతిపత్రాన్ని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురులు బాధితులు తమ ఫిర్యాదులను ప్రత్యక్షంగా వివరించడంతో పాటు వినతులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో ఎక్కువ శాతం వికలంగుల పింఛన్ల రద్దు, ఎరువుల కొరతపై వినతులు అందాయని అన్నారు. ఈ విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

మాట్లాడుతున్న జడ్జి సౌమ్య

బాల్య వివాహాలతో అనర్థాలు

ప్రజాశక్తి- బూర్జ

బాల్య వివాహాలు వలన ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆమదాలవలస సివిల్ కోర్టు జడ్జి సౌమ్య అన్నారు. సోమవారం మండలంలోని ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు గిరిజన గ్రామాల్లో నేటికీ బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. మహిళలు వివాహాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లిళ్లు చేస్తే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు చదువుపై శ్రద్ధ కనపర్చి భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్‌సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, బార్ అసోసియేషన్ సభ్యులు ఎస్.గోవిందరావు, ఎజిపి కె.త్రినాధరావు, స్టాండింగ్ కౌన్సిల్ చాపర విజయలక్ష్మి, పైడి నరసింహారావు, బి.మోహనరావు పాల్గొన్నారు.

రైతులపై వైసిపి మొసలికన్నీరు

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

2019 నుంచి 2024 వరకు రైతుల వైపు కన్నెత్తి చూడని వైసిపి నాయకులు ఇప్పుడు రైతుల కోసం ధర్నాలు, ర్యాలీలు అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే గొండు శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూసేందుకు ఇటీవల గన్నవరం పోర్టు నుంచి 10వేల టన్నులకు పైగా యూరియాను దిగుమతి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులంతా సంతోషంగా ఉన్నారని, రాష్ట్రంలో యూరియా కొరత లేదని వివరించారు. రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం కింద నగదు సాయం అందించిందన్నారు. నాడు రైతులకు సకాలంలో సాగునీరు, విత్తనాలు, ఎరువులు అందక నానా అవస్థలు పడ్డారన్నారు. వైసిపి నాయకులను ప్రజలు ఏనాడో మరిచిపోయారని, వారి ఉనికిని చాటుకునేందుకే రైతుల కోసం ధర్నా అంటూ చౌకబారు కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు.

సమీక్ష నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

'సూర్యఘర్'పై విస్తృత ప్రచారం

శ్రీకాకుళం సిటీ: పిఎం సూర్యఘర్ పథకంపై ప్రచారం లక్ష్యమని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు తెలిపారు. నగరంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో సోమవారం పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ, బ్యాంకులు కలిసి ప్రచారం చేయటం వల్ల ప్రయోజనం ఉంటుందన్నారు. రాయితీలు ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. 300 యూనిట్లు దాటి వినియోగించే వినియోగదారులకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లాలో 15 వేల కనెక్షన్లు లక్ష్యంగా చెప్పారు. దానికి అనుగుణంగా బ్యాంకర్లు పని చేయాలన్నారు. ఇప్పటివరకు 1500 రుణాలు మంజూరు చేశామన్నారు. ఇంకా 230 పెండింగ్‌లో ఉన్నాయని, త్వరితగతిన పూర్తిచేసి కొత్తవారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈదుపురంలో విష జ్వరాల్లేవు

ఇచ్ఛాపురం : మండలంలోని ఈదుపురంలో ఎటువంటి విష జ్వరాలు లేవని ఆస్పత్రి ప్రధాన వైద్యాధికారి వెచ్చ సంతోష్ తెలిపారు. గ్రామంలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి సర్వే చేశామన్నారు. గ్రామంలో ఏ ఒక్కరూ వైరల్ జ్వరాలతో బాధపడుతున్న కనిపించలేదని గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సంతోష్

పాఠశాల సందర్శన

నరసన్నపేట: మండలంలో సోమవారం పోతయ్యవలస ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ పి.దాలినాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఉన్న పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అలాగే మధ్యాహ్నం భోజనం పథకం పరిశీలిస్తూ... విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వైఎస్‌ఆర్ వర్ధంతి

ప్రజాశక్తి- బూర్జ

మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని మదనాపురం వైఎస్‌ఆర్ జంక్షన్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద నివాళ్లర్పించు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసిపి మండల నాయకులు ఖండాపు గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేడు రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి- బూర్జ

జనసేన అధినేత, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మండలంలోని కొల్లివలసలో రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, అభిమానులతో పాటు గ్రామస్తులు పాల్గొని రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కొల్లివలసలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆమదాలవలస : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ఫ్లై ఓవర్ దిగువున ఉన్న ఐకాన్ ఆస్పత్రి సమీపంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం 12 గంటల నుంచి రక్తదాన శిబిరం వద్ద డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎంఎస్ఐ రమణమూర్తి

'పోక్సో'పై అవగాహన అవసరం

ప్రజాశక్తి- పొందూరు

పోక్సో చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎఎస్ఐ డి.రమణమూర్తి అన్నారు. మండలంలోని లోలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆమదాలవలస శక్తిటీం-2 ఆధ్వర్యంలో శక్తియాప్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర సమయంలో వినియోగించాల్సిన పలు టోల్ ఫ్రీ నెంబర్లను వివరించారు. కార్యక్రమంలో శక్తిటీం సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో అన్నదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని ఎస్‌-ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని హయాతినగరం, రెల్లివీధిలో రెల్లియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. ప్రజలకు అన్నం వడ్డించారు.

అన్నదానంలో పాల్గొన్న శ్రీనివాసరావు

మెట్టూరును మండల కేంద్రం చేయాలి

కొత్తూరు : మండలంలోని మెట్టూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వ్యాపారి బి.రాజు, టిడిపి నాయకులు గడ్డవలస కరుణాకరరావు, రాంబాబులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావును సోమవారం కలిసి ప్రజా సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే దూరమవుతుందని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

నేడు భారీ వర్షాలు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో జిల్లాలో రాబోయే రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల ప్రభావంపై సమీక్షించారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కాలువలు, చెరువులు గండ్లు పడకుండా క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఇరిగేషన్ శాఖకు సూచించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. జిల్లాలో అత్యవసర పరిస్థి తులను ఎదుర్కొనేందుకు

కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు 24 గంటల పాటు సహాయం కోసం సంప్రదించవచ్చని వివరించారు.

2వ తేదీన మోస్తరు నుంచి భారీ వర్షాలు, 3, 4న మోస్తరు, 5న అల్ప వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు లోతట్టు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. వాతావరణశాఖ ఆదేశాలను పరిశీలిస్తూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

ఆటో డ్రైవర్లకు రూ.25 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఆటో కార్మికులకు రూ.25 వేలు ఆర్థిక సహాయం చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నూకాలమ్మ ఆటో వర్కర్స్ యూనియన్, అభ్యుదయ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎన్.మోహనరావు మాట్లాడుతూ ఆటో కార్మికులకు ఆక్యుపెన్సి లేక చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగాలు లేని యువతీ యువకులు స్వయం ఉపాధిపై బతకమని చెప్పే పాలకుల మాటలు విని ఆటోలు కొనుక్కున్నామని అన్నారు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం వల్ల ఆటోలకు బేరాలు లేక నష్టాలు ఊబిలో కూరుకుపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోల కోసం ఫైనాన్స్ వడ్డీ వ్యాపారుల దగ్గర నుంచి రూ.లక్షలు అప్పులు తెచ్చి వాటికి నెలనెలా వాయిదాలు కడుతూ నెట్టుకొస్తున్నా మా పైన ప్రభుత్వం గుదిబండ వేసిందన్నారు. రోజంతా కాపలా కాసిన ఆయిల్ డబ్బులు అయినా రావడం లేదని వారు అన్నారు. గతంతో పోలిస్తే ఆటో కార్మికుల

ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు

సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చిందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. నూకాలమ్మ తల్లి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బగాతి రాజు, అభ్యుదయ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాదరావు, అప్పారావు మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.ఆనందరావు ఎన్.చంద్రయ్యలు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్.తిరుపతిరావు, ఎం.సింహాద్రి, ఎస్.కృష్ణారావు, ఇప్పిలి నాగేశ్వరరావు, పరదేశి వెంకటరావు, పి.లక్ష్మణరావు, రమణ, బి.గోపాలరావు పాల్గొన్నారు.

టీకాలతో పశువులకు వ్యాధులు దూరం

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

పశువులను పరిశీలిస్తున్న పశుసంవర్ధక శాఖ డిడి, ఎడి

ప్రజాశక్తి- రణస్థలం

'పశువులకు ముద్ద చర్మ వ్యాధి' అనే శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో ఆదివారం వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. సోమవారం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.గణపతిరావు, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి.దుర్గారావు రణస్థలం, భావరాజుపాలేం, రావాడ, లంకపేట, నక్కలపేట తదితర గ్రామాల్లో సోమవారం పర్యటించి పశువులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధికి సంబంధించి 11.07.2025 నుంచి 31.07.2025 వరకు పశుసంపదకు ముద్ద చర్మవ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించడం జరిగిందన్నారు. అయితే టీకాలు వేసే సమయానికి మూడు నెలల వయసు నిండని దూడలకు టీకాలు వేసినా వ్యాధి నిరోధక శక్తి అభివృద్ధి చెందదని, ఆ వయసు దూడలకు టీకాలు వేయడం మినహాయించడం జరిగిందన్నారు. అప్పుడు టీకాలు వేయని దూడలకు మాత్రమే ఇప్పుడు ఈ వ్యాధి లక్షణాలు కనబడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే వ్యాధి లక్షణాలున్న పశువులకు క్షేత్రస్థాయి సిబ్బందితో చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ వ్యాధిపై పాడి రైతులకు క్షేత్రస్థాయి సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు పూర్తిగా తగ్గిన తర్వాత దూడలకు ముద్దచర్మ వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

విశ్వనాథం విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- పలాస

నాయకులు చేసిన అభివృద్ధి పనులే ఎప్పటికీ గౌరవాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీ కణితి విగ్రహాన్ని ఆయన కుమారులు రూ.లక్షలతో ఇండోర్ స్టేడియంను నిర్మించారు. ఈ మేరకు విగ్రహాన్ని ఎమ్మెల్యే సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వనాథం కృషితో పలాసలో ప్రభుత్వ ఐటిఐ ఏర్పడిందని, దీనివల్ల ఎంతో మందికి విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో విశ్వనాథం కుమారుడు రాజేష్, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, పాఠశాల హెచ్‌ఎం రవికుమార్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : నియామక పత్రాలు అందజేస్తున్న విప్ అశోక్

చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

విధుల్లో చేరి చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని నూతనంగా నియామకమైన అంగన్వాడీ ఆయాలకు ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు సూచించారు. నూతనంగా నియామకమైన ఎచ్చెర్ల, లావేరు మండలాలకు సంబంధించి లోపెంట పంచాయతీ యాతపేటకు చెందిన సంతోషి మినీ అంగన్వాడీ కార్యకర్తగా, ఎస్ఎస్ఆర్ పురం పంచాయతీకి చెందిన ఎ.సంతోషకుమారి, జి సిగడాం మండలం మధుపాం పంచాయతీకి చెందిన చుక్క దుర్గాభవానిలకు అంగన్వాడీ హెల్పర్లుగా నియామక పత్రాలను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలకు, బాలింతలకు, చిన్నారులకు మెరుగైన సేవలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో రణస్థలం, ఎచ్చెర్ల సిడిపిఒలు, కూటమి నాయకులు కుమరాపు రవికుమార్, బాతువ పిఎసిఎస్ చైర్మన్ నక్క మురళి, కూనబిల్లి కూర్మారావు, మధుపాం సర్పంచ్ అప్పలనాయుడు, లోపేంట సూర్యనారాయణ రెడ్డి, మజ్జి కన్నంనాయుడు, జాక కృష్ణ, పెంట ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న కార్యకర్తల, ఆయాల పోస్టులను భర్తీ చేశామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు రామయ్యపుట్టుగ తన నివాసంలో అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు సోమవారం నియామకపత్రాలను అందజేశారు. చిన్నారులను సక్రమంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రాజేశ్వరి, సూపర్‌వైజర్ సుజాత, అంగన్వాడీ యూనియన్ నాయకులు బి.హైమ పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) టవర్‌పై యువకుడు

సెల్ టవర్ ఎక్కిన యువకుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఐదేళ్ల నుంచి ప్రేమించిన యువతితో వివాహం కావడం లేదని, ప్రేమ విఫలమైందని ఒక యువకుడు బిఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. పొందూరు మండలం కింతలికి చెందిన విభూధి శివకుమార్ ఎచ్చెర్ల మండలం ఇబ్రహీంబాద్‌కు చెందిన యువతిని ప్రేమిస్తున్నాడు. ఐదేళ్ల నుంచి ప్రేమిస్తున్నా ప్రేమ ఫలించలేదు. ప్రేమని యువతి తిరస్కరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో దీపామహల్ కూడలికి చేరుకొని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉన్న టవర్ సోమవారం ఎక్కాడు, టవర్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని హల్‌చల్ చేశారు. ఆ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు 100, 112 అత్యవసర సేవల నంబర్లకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్ఐ హరికృష్ణ, ఫైర్ సిబ్బంది చేరుకొని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కిందకు దించారు. అనంతరం ఆస్పత్రికి తరలించారు. చట్ట పరంగా సమస్యపై దృష్టి పెడతామని, ఇలాంటి పనులు యువత చేయ వద్దని పోలీసులు సూచించారు. ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

అనారోగ్యంతో ఎఎస్ఐ మృతి

ప్రజాశక్తి- పోలాకి



ఆదినారాయణ (ఫైల్)

పోలాకి పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహించిన పి.ఆది నారాయణ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఎఎస్ఐ మృతిపై ఎస్ఐ జి.రంజిత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదినారాయణ ఎఎస్ఐగా మూడేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఐదు నెలల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందారని అన్నారు. సిడీ రైటింగ్‌లో అపార అనుభవం కలిగి ఉన్నతాధికారులు మన్ననలు పొందారని చెప్పారు. ఈయన స్వస్థలం నరసన్నపేట మండలం భవానీపురం వీధిలో నివాసమని అన్నారు. ఎఎస్ఐ మృతిపై పోలీసు అధికారులు, కానిస్టేబుళ్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఆటోమొబైల్స్ షాపులో చోరీ

ఎచ్చెర్ల: మండలంలో చిలకపాలెం పంచాయతీలోని పొందూరు వెళ్లే రోడ్డులో ఎవిఎన్ టవర్స్‌లో ఉన్న నాయుడు ఏజెన్సీస్ ఆటోమొబైల్స్ షాపులో సోమవారం చోరీ జరిగింది. షాపులో పని చేస్తున్న వ్యక్తి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో షాపువిడిచి కొద్ది సమయం బయటకు వెళ్లాడు. ఆ సమయంలో అపరిచిత వ్యక్తి ద్విచక్ర వాహనంపై హెల్మెట్ పెట్టుకొని వచ్చి షాపులోకి చొరబడి క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ. 40 వేలు అపహరించుకుపోయాడు. అయితే ఈ షాపుకు సిసి కెమెరాలు ఉండగా బయట ఉన్న కెమెరాలో నిందితుడు రికార్డుకాగా లోపల నగదు తీసే సమయంలో ఉన్న కెమెరాలో రికార్డు కాలేదు. షాపులో పనిచేసే వ్యక్తి ఐదు నిమిషాల తరువాత వచ్చి చూసే సరికి క్యాష్ కౌంటర్‌లో నగదు కనిపించక పోవటంతో చోరీ జరిగినట్లు గుర్తించి యజమానికి తెలియజేశాడు. షాపు యజమాని అప్పరబోతు వెంకు నాయుడు చోరీపై ఎచ్చెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అక్రమ మద్యం స్వాధీనం

ఆమదాలవలస: పట్టణంలోని కొత్తవీధికి చెందిన గుడ్ల రాము వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 144 మద్యం సీసాలను ఎస్ఐ సీపాన బాలరాజు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐకు వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం పోలీసు సిబ్బందితో దాడి చేసి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మణరావు

రక్తదాన శిబిరానికి స్పందన

కవిటి: మండలంలోని ఎర్రగోవిందపుట్టుగలో వరసిద్ధి వినాయక 42వ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మేజర్ పంచాయతీ కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా ప్రారంభించిన ఈ శిబిరంలో 40 యువకులు రక్తదానం చేశారు. చింతామణి యువజన సంఘం ఆధ్వర్యాన ఉద్దానం బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో యూత్ అధ్యక్షుడు ఎర్ర నరేష్, పెద్దలు ఎర్ర డొంబురు, ఎర్ర లక్ష్మి, ఈపరి జగన్నాథరావు, గ్రామ యువత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

బూర్జ: మండలంలో మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.యోగేశ్వరరావు తెలిపారు. మండలంలోని కొల్లివలసలో 33/11 కె.వి సబ్‌స్టేషన్ మరమ్మతులతో పాటు విద్యుత్ లైన్‌లో మరమతులు చేపట్టనుండడంతో మండలంలోని చిన్నలంకాం, అన్నంపేట, తోటవాడ, నీలంపేట, అప్పలపేట తదితర గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

పింఛన్ల పంపిణీ

రణస్థలం రూరల్ : పింఛను అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలంలోని వెంకటరావుపేట, కోష్ట పంచాయతీ దువ్వానపేటలోఎన్‌టిఆర్ భరోసా పింఛన్లును విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయమన్నారు. ఇప్పటికి వరకు ఒక్క అర్హుని పింఛను నిలిపివేయలేదని, ఎవరిపైన కోతలు విధించబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, రౌతు శ్రీనివాసరావు, పైడి అప్పుడు దొర, ఎంపిటిసి ఆసిరినాయుడు, పిసిని అప్పలనాయుడు, వంశీ, దన్నాన రవీంద్ర, కొత్తకోట్ల సత్యమప్పుడు, గురాన రామారావు, బొంతు రమణ, సుంకర ధనుంజయ, ముక్కు ఆదినారాయణ, రాముడు, కరాటే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లావేరు: ఒకటో తేదీ ఉదయం 5 గంటలకే లబ్ధిదారుల ఇళ్లకి సచివాలయ సిబ్బంది వచ్చి పింఛనుదారులకు పింఛన్లు అందజేస్తున్నారు. లావేరు మండలానికి సెప్టెంబర్ నెలకు సంబంధించి 10, 851 పింఛన్లకుగాను సోమవారం 10,059 ఫించన్లు సిబ్బంది పంపిణీ చేశారు. 93.23 శాతం పూర్తయిందని, పంపిణీకి 792 ఫించన్లు పంపిణీకి ఉన్నట్లు ఎంపిడిఒ పి.వెంకట్ రాజు తెలిపారు.

నరసన్నపేట : మండలంలోని మాకివలసలో ఎన్‌టిఆర్ భరోసా పించన్లను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, యూనిట్ ఇన్‌ఛార్జీ యాళ్ల వేణుగోపాలరావు పాల్గొన్నారు.

పలాస : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో 29వ వార్డులో ఎన్‌టిఆర్ భరోసా పింఛనను ఎమ్మెల్యే గౌతు శిరీష పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, ఎం.నరేంద్ర చిన్ని, మల్లా శ్రీనివాసరావు, జోగ మల్లి, అంబటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కవిటి : ప్రగడపుట్టుగలో పింఛను పంపిణీ చేస్తున్న నాయకులు

కవిటి: గత 15 రోజులుగా తమ పింఛను ఉంటుందో పోతుందో అంటూ ఆందోళన చెందిన ఎంతోమంది వికలాంగులు సోమవారం ఊపిరి పీల్చుకున్నారు. ఎప్పటిలాగానే అందరితో పాటు తమకు పింఛను ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఈ సంతోషం మూన్నాళ్ల ముచ్చటగా కాకుండా తమకు జీవితాంతం ఉండాలని ఇటీవల నోటీసులు అందుకున్న వికలాంగ పింఛనుదారులు కోరుతున్నారు.

చంద్రబాబు పాలన ఓ మైలురాయి

కవిటి: ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఈ 30 ఏళ్లలో 30 కీలకమైన పథకాలు, సంస్కరణలతో చంద్రబాబు పాలన రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట మైలురాయిగా నిలిచిందని ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 1995, సెప్టెంబరు 1న తొలిసారి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు ఈ మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ప్రవేశపెట్టిన అనేక పథకాలు, సంస్కరణలు రాష్ట్రాభివృద్ధికి పునాదులు వేశాయని అన్నారు. ప్రజల వద్దకు పాలన, జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి భాగస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టగా, క్లీన్ అండ్ గ్రీన్ ఉద్యమం ద్వారా ప్రజా చైతన్యానికి మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. మహిళల సాధికారతకు దీపం, బిసిల వృత్తిదారుల కోసం ఆదరణ, మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిన చంద్రబాబు తొలిసారిగా డ్వాక్రా మహిళా సంఘాలు ఏర్పాటు చేసి రాష్ట్ర మహిళా శక్తికి దిశానిర్దేశం చేశారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి ఆయన అనుభవం అవసరమని స్పష్టం చేశారు.

పలాస : సిఎం చంద్రబాబు తొలిసారి సిఎం పదవి చేపట్టి ప్రమాణ స్వీకారానికి 30 ఏళ్లు అయ్యిందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం విలేకరులతో మాట్లాడారు.

రూ.లక్షదాటింది

కవిటి: మండలంలోని డి.జి.పుట్టుగలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన వేలం పాటలో లడ్డు భారీ ధర పలికి ఔరా అనిపించింది. 51 కేజీల వినాయక లడ్డూను అదే గ్రామానికి చెందిన కరగాన పోలయ్య - లయ దంపతులు రూ.1,00,201లకు కైవసం చేసుకున్నారు. దీంతో లడ్డూతో పాటు 15 తులాల వెండి వినాయక ప్రతిమను నిర్వాహకులు పోలయ్య - లయ దంపతులకు అందించారు. అదే మండపంలోని 2 కేజీల చిన్న లడ్డు అదే గ్రామానికి చెందిన బెందాళం భువన్ - చంద్ర సోనియా దంపతులు రూ.75,500లకు కైవసం చేసుకున్నారు. ప్రతిభా యువజన సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : మండలంలోని మతలబుపేటకు చెందిన మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు నూక కోటేశ్వరరావు వరుసగా ఏడోసారి గణేష్ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. గ్రామంలో ఈ ఏడాది ఏర్పాటు చేసిన గణేష్ పంచమి రాత్రి మహోత్సవాల సందర్భంగా స్వామివారి లడ్డూకు నిర్వాహకులు వేలం పాట నిర్వహించారు. పలువురు ఈ వేలం పాటలో లడ్డూ కోసం పోటీపడగా కోటేశ్వరరావు రూ.12 వేలుకు లడ్డూను దక్కించుకున్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి గ్రామంలో నిర్వహిస్తున్న గణేష్ లడ్డూ ప్రసాదాన్ని వరుసగా కోటేశ్వరరావు దక్కించుకోవడం విశేషం.

కవిటి : లడ్డూతో పోలయ్య

బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు

సమీక్షిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లాలోని బాలబాలికల హక్కులను కాపాడేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం సమావేశ మందిరంలో బాలల సమస్యలు, ఫోక్సో చట్టం, బాలల హక్కుల చట్టం, పనిప్రదేశాల్లో మహిళలకు రక్షణ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తప్పనిసరిగా చిల్డ్రన్ కమిటీలు, ఫిర్యాదుల బాక్సలు, ఈగల్‌క్లబ్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, ప్రొటెక్షన్ కమిటీలు, యువశక్తి కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అనాథ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారికి అవసరమైన రక్షణ, సహాయాన్ని అందించేందుకు అధికారులు చురుకుగా ఉండాలని సూచించారు. ఫోక్సో బాధితులకు ఆస్పత్రుల్లో ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే బాల్యవివాహాల నిర్మూలన కోసం కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజం మొత్తం ఈ దిశగా సహకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. జిల్లాలో ఎక్కడైనా అనాథ పిల్లలు ఉన్నట్టు గమనించినప్పుడు వెంటనే బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలని కోరారు. అర్హులైన పిల్లలకు నెలకు రూ.4 వేల సహాయం అందిస్తామని తెలిపారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడీ ఐ.విమల, నగర కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీధర్‌రాజా, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ యు.శ్రీలక్ష్మి, జిల్లా బాలల శిక్షణ అధికారి కె.వి.రమణ పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

ఫోటో: ఉద్యోగ విరమణ చేసిన వారితో ఎస్‌పి మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం సిటీ: సుదీర్ఘకాలం జిల్లా పోలీసుశాఖకు ఉద్యోగులుగా అందించిన సేవలు చిరస్మరణీయమని, ఉద్యోగ విరమణ పొందిన వారి సేవలను జిల్లా ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి కొనియాడారు. జిల్లాలో మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.త్రినేత్రి, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వరదరాజులు, సిసిఎస్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆదివారం ఉద్యోగ విరమణ పొందారు. వీరిని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో అంకిత భావంతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి సేవలు అందించారని, విధి నిర్వహణలో ఎన్నో సమస్యలు ఎదురైనప్పటికీ ఎక్కడా రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారని అభినందించారు. ఎటువంటి సమస్యలున్నా జిల్లా పోలీస్‌శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు కె.వి రమణ, పి.శ్రీనివాసరావు, కార్యాలయ ఎఒ సిహెచ్ గోపీనాథ్, సిఐలు సూర్యచంద్ర మౌళి, నాగరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమ నాయుడు, ట్రెజరర్ భుజంగరావు, సభ్యులు జగదంబ పాల్గొన్నారు.

కార్మికులకు చట్ట ప్రకారం జీతాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

కార్మికశాఖ ఉప కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆన్‌లైన్‌లో తనిఖీ నగరంలోని దుకాణాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గుజరాతిపేటలోని డిపార్ట్మెంటల్ స్టోర్స్‌లో పనిచేస్తున్న 10 మంది కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం తక్కువ వేతనాలు చెల్లిస్తున్నట్లు గుర్తించారు. దీంతో యజమానుల నుంచి రూ.85,094 తేడా వేతనాన్ని డి.డి రూపంలో కార్మికులకు చెల్లింపజేశారు. అదేవిధంగా మరో హోటల్ యజమాని పై కేసు నమోదు చేసి, స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, రూ.2 వేలు జరిమానా విధించామని ఉప కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో దుకాణాలు, వ్యాపార సంస్థల యజమానులు తమ వద్ద పని చేస్తున్న కార్మికులకు చట్టప్రకారం జీతభత్యాలు చెల్లించాలని, సంక్షేమం, భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆన్‌లైన్ వేతనాలు పరిశీలిస్తున్న కార్మిక శాఖ ఉప కమిషనర్ దినేష్ కుమార్

చీకటిమయంగా ఉన్న అండర్ టన్నెల్

అంధకారంలో అండర్ టన్నెల్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని రైల్వే అండర్ టన్నెల్‌లో విద్యుత్ దీపాలు వెలగక వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్దిరోజులుగా లైట్లు పని చేయకపోవడంతో చీకటిలో తరచూ చిన్నా, పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నిల్వవున్న నీరు, మరోవైపు చీకటి కారణంగా వాహనదారులు నరకయాతన అనుభవించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇంత అసౌకర్యం ఎదురవుతు న్నప్పటికీ రైల్వే అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తూ సమస్యను పెంచుతున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

అలరించిన నాట్య ప్రదర్శన

ఇచ్ఛాపురం: మండలంలోని సన్యాసిపుట్టుగ సుస్వాగతం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యాన వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఎగువ వీధికి చెందిన వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, జానపదాలు, ఒరియా సంబల్పూరి నృత్యాలు ఆహుతులను అలరించాయి. 25 మంది చిన్నారులతో రసవత్తరంగా సాగిన ఈ నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి. జానపదల్లో హుషారైన చక్కటి పాటలకు చక్కని ప్రదర్శన చేశారు. గ్రామ పెద్దలు నాట్య గురువు శృతి పట్నాయక్, అకాడమీ స్థాపకులు చిన్నా గురు స్వామిని సన్మానించి చిన్నారులకు బహుమతులు అందజేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

మన పాఠశాల

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

స్థానిక నగర పాలక ఉన్నత పాఠశాలలో సోమవారం ఎబిఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో అవర్ స్కూల్ అవర్ ప్రైడ్ కార్యక్రమం నిర్వహించారు. ఎపియుఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాలు సామూహికంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఎపి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పప్పల శివరామ్ ప్రజాద్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రగతి సాధించాలని, ఉత్తమ, నైపుణ్య విద్యార్థుల లక్ష్యంగా చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉరిటి రామనాథం, సుబ్రహ్మణ్యం, అప్పన్నదాసు, గోవిందరావు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల పరామర్శ

ఇచ్ఛాపురం : మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు దక్కత అచ్యుత రామయ్య రెడ్డి సతీమణి దక్కత ఆదిలక్ష్మి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి బోర పుష్ప, మాజీ ఎంపిపి కారింగ మోహనరావు, వైసిపి మండల అధ్యక్షులు పి.రాజశేఖరరెడ్డి, ఆసి పురుషోత్తంరెడ్డి, వివేకానందరెడ్డి ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు.